

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


**మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు: మంత్రి ఆనం**




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 156 పేజీలు - 04 వెల - 05/- శుక్రవారం 05-06-2026


## అనుమతి ఉన్నా లేకున్నా.. ధర్నా ఆగదు

: కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక



- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- జూన్ 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనకు సిద్ధమైన కాక్రోచ్ జనతా పార్టీ
- ఈ నిరసనకు మద్దతు ప్రకటించిన విద్యా సంస్కర్త సోనమ్ వాంగ్‌చుక్

మిగతాది 2లో

## రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలు..



2

- దేశంలో ఆర్థిక సునామీ తప్పదని రాహుల్ గాంధీ హెచ్చరిక
- ఇది కేవలం భయాన్ని సృష్టించడమేనని తిప్పికొట్టిన బీజేపీ
- దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని పలు గణాంకాలు విడుదల
- ఎమర్జెన్సీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ గత చరిత్రను గుర్తుచేసిన నేతలు

దేశంలో త్వరలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని, ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను ప్రకటించవచ్చని కాంగ్రెస్

# ఏపీ కేబినెట్ భేటీ..

## 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

పోలవరం ఎడమ కాలువకు సవరించిన అంచనాలు, పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు భూకేటాయింపులు



- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- లండన్ ఐ తరహాలో అమరావతిలో 'అమరావతి ఐ' నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం
- రాష్ట్రానికి కొత్త విమానయాన పాలసీ, పర్యాటకాన్ని పెంచేలా బీచ్ షాక్‌ల ఏర్పాటు

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసే పలు చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే 'అమరావతి ఐ' ప్రాజెక్టు నుంచి గ్రామీణ పేదల బతుకులకు భరోసా ఇచ్చే కొత్త ఉపాధి హామీ పథకం వరకు దాదాపు 35కు పైగా కీలక అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను సమగ్రంగా వివరించారు.

**అమరావతికి ఐకానిక్‌గా 'అమరావతి ఐ'**

లండన్, దుబాయ్ నగరాల్లోని ఐకానిక్ నిర్మాణాల తరహాలో, కృష్ణా నది ఒడ్డున ఆరు ఎకరాల విస్తీర్ణంలో 'అమరావతి ఐ' నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (ఐడీఫీూ) పద్ధతిలో 30 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీనికోసం టెండర్లు ఆహ్వానించేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి, కృష్ణా నది అందాలను పర్యాటకులు వీక్షించేందుకు వీలు కలుగుతుందని, ఇది ప్రపంచ పర్యాటక పటంలో అమరావతికి ప్రత్యేక స్థానం కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**రాజధాని నిర్మాణ పనులకు ఊతం**

మిగతా 2లో

# ఇరాన్ యుద్ధం సెగ..

## భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం?

స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్న విదేశీ మదుపర్లు

- ఇరాన్ యుద్ధ ప్రభావం తగ్గించేందుకు కేంద్రం చర్యలు
- ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు చేసే యోచన
- ఆదాయపు పన్ను చట్ట సవరణకు ఆర్డినెన్స్ తెస్తున్నట్లు సమాచారం



ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించడమే లక్ష్యంగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించినట్లు సమాచారం. ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించనున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెట్టే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టీసీజీ) పన్ను చెల్లిస్తున్నారు. 12 నెలల కంటే ఎక్కువ కాలం

మిగతాది 2లో

## ఆంగ్రూ అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకంను రైతులకు అందించిన మంత్రి




- రైతుల విత్తన వ్యయాన్ని తగ్గించి అధిక దిగుబడులు అందించే సరికొత్త పత్తి రకం
- ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకు మంత్రి అభినందనలు

2

అమరావతి, జూన్ 4: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రూ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకం 'లాం బీజీ టూ-2208 (ఆదిత్య బీజీ-2)' విత్తనాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంగ్రూ ఉపకులపతి డా. పాలడుగు వెంకట సత్యనారాయణతో కలిసి మంత్రి ఈ విత్తనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులు ప్రతి సంవత్సరం ప్రైవేట్ కంపెనీల నుంచి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపడుతున్న పరిశోధనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు

## 50 నుంచి 100 శాతం భూముల విలువ పెంపు

: కీలక వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



2

- రానున్నాయని ప్రకటించిన ప్రభుత్వం
- ఈ పెంపుతో ఖజానాకు రూ.1,400 కోట్ల అదనపు ఆదాయం అంచనా
- రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు లేదని, సబ్-రిజిస్ట్రార్ల అధికారాలకు కోత విధించినట్టు వెల్లడి

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూముల విలువలు 50

# పవన్ కల్యాణ్ భాష,

## తీరు సరిగా లేదు: గుత్తా సుఖేందర్ రెడ్డి



- తెలంగాణ ఆవిర్భావ వేడుకల వేళ పవన్ ఇక్కడ సభ పెడతాననడం సరికాదన్న గుత్తా
- చంద్రబాబు, పవన్, మంత్రులు అమరావతిలో ఉండాని సూచన

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కూటమి నాయకులకు, ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన ఏపీ నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుగుతున్న ఈ కీలక సమయంలో.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇక్కడ సభలు నిర్వహిస్తామనడం ఎంతమాత్రం సరైనది కాదని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడిన భాష, ఆయన తీరు అస్సలు బాలేదని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిపై కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి

మిగతాది 2లో

# ఈతకు వెళ్లి నలుగురు చిన్నారుల మృతి



2

- బాలుర ప్రాణం తీసిన ఈత
- ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలో ఘటన
- మృతుల్లో ఇద్దరు అన్నదమ్ములు
- వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వెళ్లి దుర్ఘటన

ఏపీలోని ప్రకాశం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గురువారం నాడు ఒంగోలు మండలం పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే, మృతులను కర్రేటి అభిరామ్ (14), కర్రేటి సుశాంత్ (12), పొదిలి చిన్ను (11), ఇల్ల దినేష్ (10)గా గుర్తించారు.

## తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం..

# జనజీవనం అస్తవ్యస్తం

2



- తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో స్తంభించిన జనజీవనం
- కరీంనగర్, సిద్దిపేట, జనగామ, ములుగు జిల్లాల్లో వర్ష ప్రభావం

# 50 నుంచి 100 శాతం భూముల విలువ పెంపు

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూముల విలువలు 50 నుంచి 100 శాతం వరకు పెరగనున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాకు అదనంగా సుమారు రూ.1,400 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జూన్ 5వ తేదీ నుంచి సవరించిన కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి.



ఈ నేపథ్యంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ విలువలను సవరించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ముఖ్యంగా అధిక డిమాండ్ ఉండే శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఖాజాగూడ వంటి ప్రాంతాల్లో పెంపు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు సబ్-రిజిస్ట్రార్ల అధికారాలను గణనీయంగా తగ్గించినట్టు తెలిపారు. కొత్త రేట్లపై ప్రజల సందేహాలు, ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్టు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయని అన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితాలో పెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి కూడా మంత్రి మాట్లాడారు. ఈ పథకం కోసం ఇప్పటివరకు రూ.7,000 కోట్లు విడుదల చేశామని, ఒకవేళ కేంద్రం నుంచి నిధులు రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే బిల్లులు చెల్లించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తుందని భరోసా ఇచ్చారు.

# ఆంగ్రూ అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకంను రైతులకు అందించిన మంత్రి

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులు ప్రతి సంవత్సరం ప్రైవేట్ కంపెనీల నుంచి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపడుతున్న పరిశోధనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. పత్తి విత్తనాల్లో కల్తీ సమస్యల వల్ల రైతులు నష్టపోతున్న నేపథ్యంలో, ఆంగ్రూ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ నూతన రకం రైతులకు భరోసానిచ్చేలా ఉందన్నారు. బీటీ సాంకేతికతపై పేటెంట్ హక్కులు ముగిసిన అనంతరం సుమారు తొమ్మిదేళ్లపాటు శాస్త్రీయ పరిశోధనలు, అఖిల భారత స్థాయి పరీక్షలు నిర్వహించి ఈ రకాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జాతీయ విత్తన విడుదల కమిటీ ఆమోదంతో విడుదలైన ఈ రకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేసిన తొలి బీటీ పత్తి రకం కావడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా సాగుకు అనుకూలంగా ఈ రకాన్ని సిఫారసు చేసినట్లు తెలిపారు. అధిక దిగుబడులు, మెరుగైన నాణ్యత లాం బీజీ టూ-2208 రకం హెక్టారుకు 32 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడిని ఇచ్చే సామర్థ్యం కలిగి ఉందని శాస్త్రవేత్తలు వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న హైబ్రిడ్ రకాలతో సమానమైన దిగుబడిని ఇవ్వడంతో పాటు మెరుగైన దూది నాణ్యతను కలిగి ఉందన్నారు. ఇది సూటి రకం (వెరైటీ) కావడంతో రైతులు ప్రతి సంవత్సరం కొత్త విత్తనాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, తమ పొలాల్లో పండించిన పంట నుంచి విత్తనాన్ని భద్రపరచుకొని తిరిగి వినియోగించుకోవచ్చని తెలిపారు. దీంతో విత్తనాలపై అయ్యే పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారు.

### పురుగులు, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం

ఈ రకం శనగ పచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగు వంటి కాయ తొలిచే పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. అదేవిధంగా పచ్చదోమ, తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక వంటి రసం పీల్చే పురుగుల ప్రభావాన్ని కూడా తగ్గించే లక్షణాలు కలిగి ఉందన్నారు. బ్యాక్టీరియల్ బ్లైట్, సర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు, తుప్పు తెగులు, వెర్రి తెగులు వంటి ప్రధాన వ్యాధులను తట్టుకునే సామర్థ్యం ఉండటంతో రైతులు పురుగు మందులు, తెగుళ్ల నివారణ మందులపై చేసే ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు.

ప్రత్యేక లక్షణాలు

- రకం : లాం బీజీ టూ -2208 (ఆదిత్య బీటీ-2)
- దిగుబడి : హెక్టారుకు 32-35 క్వింటాళ్లు
- కాయ బరువు : 5.5 నుంచి 6 గ్రాములు
- దూది పొడవు : 29.5 నుంచి 30 మి.మీ.
- దూది సున్నితత్వం : 4.3 నుంచి 4.6 మైక్రోనైర్
- దూది బలం : 33.1 గ్రాములు/టెక్స్

ఈ రకం సాధారణ సిఫారసు చేసిన దూరం కంటే సాంద్రతతో సాగు చేసినప్పుడు మరింత అధిక దిగుబడులు సాధ్యమవుతున్నట్లు పరిశోధనల్లో గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తల బృందాన్ని మంత్రి అచ్చెన్నాయుడు, ఆంగ్రూ ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ అభినందించారు. కార్యక్రమంలో విత్తన ధృవీకరణ సంస్థ డైరెక్టర్ డా. యడ్లపల్లి సతీష్, పరిశోధనల సంచాలకురాలు డా. వి. సుమతి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. ఎన్.వి.వి.ఎస్. దుర్గాప్రసాద్, ప్రధాన పత్తి శాస్త్రవేత్తలు డా. రాఖమణి, డా. ఎన్. చాముండేశ్వరి, డా. చాపర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కేబినెట్ భేటీ.. 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

### రాజధాని నిర్మాణ పనులకు ఊతం

అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. హైకోర్టు భవనం బాహ్య సుందరీకరణ పనుల కోసం రూ. 547 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అదేవిధంగా, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీల నివాస భవనాల్లో హోమ్ ఆటోమేషన్, ఇతర ఆధునిక సౌకర్యాల కల్పన కోసం రూ. 94.90 కోట్ల పనులకు ఆమోదం తెలిపింది. రాజధానిలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం ఏపీఐఐసీకి ఎనిమిది ఎకరాల భూమి కేటాయింపును నిర్ధారించారు. రానున్న 9-10 నెలల్లో దీని నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### గ్రామీణ ఉపాధికి 125 రోజుల గ్యారెంటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్' (ఎదీ+-=ూహీూజీ×) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జూలై 1, 2026 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. దీని కింద ప్రస్తుతం ఉన్న 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచారు. దీనివల్ల ప్రతి గ్రామీణ కుటుంబానికి అదనంగా ఏటా రూ. 7,675 లబ్ధి చేకూరుతుంది. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తాయి. అంతేకాకుండా, కూలీలకు 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని, ఆలస్యమైతే రోజుకు 0.05% చొప్పున వడ్డీ చెల్లించాలని నిబంధన విధించడం గమనార్హం.

### కొత్త పాలసీలతో ప్రగతి పథం

విమానయాన పాలసీ: రాష్ట్ర విమానయాన రంగంలో భారీ లక్ష్యాలతో కొత్త పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2035 నాటికి ప్యాసింజర్ మార్కెట్ షేర్‌ను 4 శాతానికి, ఎయిర్ కార్గో మార్కెట్ షేర్‌ను 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త విమానాశ్రయాలు, వాటర్ డ్రోమ్‌ల ఏర్పాటు, ఏరోస్పేస్ తయారీలో పెట్టుబడులను ఆకర్షించడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశాలు. బీచ్ షాక్ పాలసీ: రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గోవా, ఒరిస్సా తరహాలో బీచ్ షాక్‌ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్ట్‌గా తొలి దశలో చీరాలలోని సూర్యలంక, విశాఖపట్నం బీచ్‌లలో రెండేసి చొప్పున షాక్‌లను ఏర్పాటు చేస్తారు.

అవయవదాన చట్టం: అవయవదానం, అవయవ మార్పిడి కార్యకలాపాలను నియంత్రించేందుకు కేంద్రం తీసుకొచ్చిన 'ది ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్-2011'ను రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, అవయవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురానున్నారు.

### వ్యవసాయం, పరిశ్రమలకు చేయూత

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ప్యాకేజీ 5, 5ూ పనులకు సంబంధించి అంచనా వ్యయాన్ని రూ. 352.6 కోట్ల నుంచి రూ. 796.66 కోట్లకు సవరిస్తూ కేబినెట్ పరిపాలన అనుమతులు ఇచ్చింది. అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టుకు 21 పోస్టులను మంజూరు చేసింది. ఈ కేసుల పరిష్కారానికి మంత్రులతో ఒక సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం నెడ్‌క్యాప్ ద్వారా పలు కంపెనీలకు భూములు లీజుకు ఇచ్చే ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది.

### ఇతర కీలక నిర్ణయాలు

శ్రీ సిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ: తిరుపతి జిల్లా శ్రీ సిటీలో కొత్త ప్రైవేట్ యూనివర్సిటీ ఏర్పాటుకు వీలుగా ఏపీ ప్రైవేట్ యూనివర్సిటీ యాక్ట్-2016 సవరణకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదం.

అంతర్జాతీయ యోగా దినోత్సవం: జూన్ 7 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు రూ.10 కోట్లు మంజూరు.

భూముల రీ-క్లాసిఫికేషన్: గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు గ్రామంలోని 25 ఎకరాల 'ట్యాంక్ పోరంబోకు' భూమిని 'గ్రామ కంఠం'గా మార్చేందుకు నిర్ణయం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

టీడీపీ కార్యాలయాలకు భూమి: అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల నిర్మాణానికి 66 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూమి కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తంమీద, ఈ కేబినెట్ సమావేశం రాజధాని అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టించడం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడం, గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం, పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి బహుముఖ లక్ష్యాలతో సాగింది. ఈ నిర్ణయాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు: మంత్రి ఆనం

- గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వ కసరత్తు
- తక్షణమే సమగ్ర బ్లూప్రింట్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు
- ఆరు జిల్లాల్లో ఘాట్లు, ఆలయాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళిక
- పిండప్రదానాలు, భక్తుల వసతి, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



అమరావతి, జూన్ 4:లిలి రానున్న గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే విధంగా మహా కుంభమేళా తరహాలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు,



ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పుష్కరాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పుష్కరాల నిర్వహణకు సంబంధించిన సమగ్ర బ్లూప్రింట్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో పుష్కర ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు, విస్తరణ, పరిశుభ్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, భక్తుల వసతి, రవాణా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. త్వరలో సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఘాట్లను స్వయంగా పరిశీలిస్తామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా పిండప్రదాన కార్యక్రమాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అవసరమైన వేద పండితులు, అర్చకులు, బ్రాహ్మణుల సంఖ్యపై అంచనాలు రూపొందించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆరు జిల్లాల్లోని ఆలయాల అభివృద్ధి, నిర్మాణ పనులకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి ప్రాధాన్యత ఆధారంగా అమలు చేయాలని ఆదేశించారు. గోదావరి రెండు తెలుగు రాష్ట్రాల ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్న మంత్రి, తెలంగాణ దేవాదాయ శాఖతో సమన్వయం చేసుకుని ఉభయ రాష్ట్రాల్లో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పర్యాటక, రోడ్లు-భవనాల శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి నెల గోదావరి పుష్కరాల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తూ పనుల ప్రగతిని పర్యవేక్షిస్తామని పేర్కొన్న మంత్రి, రాష్ట్ర ప్రతిష్ఠకు అద్దం పట్టే మహత్తర ఆధ్యాత్మిక వేడుకగా గోదావరి పుష్కరాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు.

## తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం..

# జనజీవనం అస్తవ్యస్తం

తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదారులపై వర్షపు నీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

## పవన్ కల్యాణ్ భాష, తీరు సరిగా లేదు: గుత్తా సుఖేందర్ రెడ్డి

వ్యాఖ్యలు చేశారు. "అమరావతి బ్రహ్మాండమైన రాజధాని అని చెబుతున్న ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అక్కడి మంత్రులు ముందు అమరావతిలోనే నివాసం ఉండాలి" అని సూచించారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ వనరులు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఏపీకి సుదీర్ఘమైన సముద్ర తీరంతో పాటు, రకరకాల పోర్టులు కూడా ఉన్నాయని... కాబట్టి ఆ నాయకులంతా వారి రాష్ట్ర అభివృద్ధిని చూసుకోవాలి తప్ప, తెలంగాణ వైపు చూడాల్సిన అవసరం లేదని హితవు పలికారు. ఇక్కడ ఎలాంటి విద్వేషాలు సృష్టించడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించారు. తెలంగాణ వ్యవసాయ రంగం, ధాన్యం కొనుగోళ్లపై గుత్తా సుఖేందర్ రెడ్డి పలు వివరాలను పంచుకున్నారు. తెలంగాణలో ఇప్పటికే 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రైతులు సాంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా పంట మార్పిడి వైపు దృష్టి సారించాలని కోరారు. ప్రస్తుతం మన రైతులు వరి, పత్తి తప్ప వేరే ఇతర పంటలు పండించడం లేదని, దీనిపై మార్పు రావాలని ఆయన వివరించారు.

# ఈతకు వెళ్లి నలుగురు చిన్నారుల మృతి

వీరిలో అభిరామ్, సుశాంత్ అన్నదమ్ములు. వేసవి తాపం అధికంగా ఉండటంతో ఉపశమనం కోసం వీరంతా సరదాగా ఈత కొట్టేందుకు గ్రామ సమీపంలోని ఓ నీటి గుంట వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటి తర్వాత నలుగురి మృతదేహాలను వెలికితీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డీఎస్‌బీవీ స్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అనుమతి ఉన్నా లేకున్నా.. ధర్నా ఆగదు

ఆన్‌లైన్‌లో వ్యంగ్య వేదికగా ప్రారంభమైన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఇప్పుడు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమైంది. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఈ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఇందులో భాగంగా ఈ శనివారం (జూన్ 6) ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు ప్రకటించింది. పోలీసుల అనుమతి లభించినా, లభించకపోయినా శాంతియుత పద్ధతిలో తమ నిరసనను కొనసాగిస్తామని పార్టీ ప్రతినిధులు స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో ఈ ఉద్యమం పురుడుపోసుకుంది. ముఖ్యంగా నీట్-యూజీ 2026 పేపర్ లీకేజీ వంటి వరుస కుంభకోణాల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారడంపై ఈ వేదిక గళమెత్తుతోంది. ప్రస్తుతం బోస్టన్‌లో ఉన్న పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ డిప్కే, ఈ నిరసన కార్యక్రమానికి నేతృత్వం వహించేందుకు జూన్ 6వ తేదీ ఉదయం 8 గంటలకు ఢిల్లీ చేరుకోనున్నారు. ఆయన వచ్చిన తర్వాతే పోలీసుల అనుమతి కోరుతూ దరఖాస్తు చేస్తామని.. ప్రజాస్వామ్య నిరసనలకు అధికార యంత్రాంగం కల్పిస్తున్న అడ్డంకులను నిరసించడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, విజేతా దహియా, అశుతోష్ రాంకా వెల్లడించారు. ఈ ఉద్యమానికి ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇప్పటికే తన మద్దతు ప్రకటించారు. విద్యా వ్యవస్థలో సంస్కరణల దిశగా ప్రభుత్వం జూన్ 5వ తేదీలోగా తగిన చర్యలు తీసుకోని పక్షంలో, తాను కూడా ఈ నిరసనలో పాలుపంచుకుంటానని ఆయన హెచ్చరించారు.

# రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలు..

అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేసింది. బుధవారం కాంగ్రెస్ గిరిజన విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, దేశంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, తీవ్రమైన ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు. గతంలో ఆర్థిక ఒత్తిళ్ల నుంచి దేశాన్ని కాపాడిన వ్యవస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేకతను అణచివేసేందుకు ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించే అవకాశం ఉందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ ఆరోపణలపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు, ఇది కచ్చితంగా భయాన్ని వ్యాప్తి చేయడమేనని విమర్శించారు. గత దశాబ్ద కాలంలో ఆర్థిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశామని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగం, వాహన అమ్మకాలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, భారీ విదేశీ మారక నిల్వలు వంటివి ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. సునామీ 2013లో వచ్చిందని, ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే, బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్రమంత్రి, జేడీ(యూ) నేత లలన్ సింగ్ స్పందిస్తూ, రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని పలువురు బీజేపీ నాయకులు విమర్శించారు.

# ఇరాన్ యుద్ధం సెగ..

## భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం?

నెలల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై ఈ పన్ను విధిస్తారు. దీనికి తోడు ప్రభుత్వ బాండ్ల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై 20 శాతం విత్‌హోల్డింగ్ పన్ను కడుతున్నారు. గతంలో దీనిపై ఉన్న 5 శాతం రాయితీ రేటును 2023 లోనే కేంద్రం తొలగించింది. అయినా ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలను అడ్డుకునేందుకు పన్ను కోతలు విధించాలనే డిమాండ్లు వచ్చాయి. దేశ విదేశీ మారక నిల్వలను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులో మరికొన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకోవచ్చుని అధికారిక వర్గాలు అంటున్నాయి. మూలధన లాభాలపై పన్నులను తగ్గించడం గురించి ఇన్వెస్టర్ల అభిప్రాయాలను వినడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రకటించారు. ఆమె ప్రకటన చేసిన కొద్ది రోజుల్లోనే కేంద్ర మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు రావడం గమనార్హం.

# ఈనెల 6న మండల సమావేశం



దొర్నిపాడు జూన్ 4 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు గోపవరం అమరాన్ రెడ్డి అధ్యక్షతనఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు వారి వారి గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనుల నివేదికలతో హాజరుకావాలని ఆమె కోరారు,అదే విధంగా పంచాయతీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు

# కొనసాగుతున్న భూముల వేలం పాటలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 4 : బండి ఆత్మకూరు మండలంలో దేవాలయ భూములు సంబంధించిన వేలంపాటలు కొనసాగుతున్నాయి. గురువారం సింగవరం గ్రామానికి సంబంధించిన వెంకటేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానములకు సంబంధించిన 41.06 దేవాలయ భూములను ఒక ఏడాదికి కౌలు నిమిత్తమై వేలం పాటలను నిర్వహించారు. ప్రస్తుత సంవత్సరం 14 లక్షల 66 వేలకు వేలంపాటలు జరగగా, గత సంవత్సరం 13 లక్షల ఏడు వేల రూపాయలకు వేలంపాటలు జరిగాయి. ప్రస్తుతం నిర్వహించిన వేలం పాటల్లో 1,59,000వేల రూపాయల ఆదాయం వచ్చింది. ఓంకార దేవస్థానమునకు సంబంధించిన 7.60 భూములకు వేలంపాటలు నిర్వహించారు. గత సంవత్సరం రెండు లక్షల 45 వేల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది నిర్వహించిన వేలం పాటల్లో రెండు లక్షల 52 వేల రూపాయల ఆదాయం వచ్చింది. 7000 రూపాయల వరకు ఈ ఏడాది ఆదాయం పెరిగిందని తెలుస్తోంది. ఈ బహిరంగ భూముల వేలం పాటల నందు పర్యవేక్షణాధికారిగా వెలుగోడు గ్రూపు దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్ధన, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్, దేవస్థానముల చైర్మన్లు శివ సాయి సంజన్న నాయుడు, అల్లె చెన్నారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు విజయ్ కుమార్,రామసుబ్బయ్య నబి రసూల్, నాగభూషణం, మల్లికార్జున,గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. వేలంపాటలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఆళ్లగడ్డలో జూన్ 5న
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

**"వన్ మంత్ -- ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీన ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని కలెక్టర్ తెలిపారు. అలాగే గత మూడు వారాలుగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో స్వీకరించిన వినతులపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలకు సంబంధించిన ఎండార్స్‌మెంట్ కాపీలను అర్జీదారులకు అందజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు భూమిపూజ



హోళగుంద పల్లె వెలుగు జూన్ 04 హొళగుంద మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు గురువారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి , వైకుంఠం శివ ప్రసాద్ ఆదేశాల మేరకు, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య , మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత, మహానటుడు డాక్టర్ ఎన్టీఆర్ గారి సేవలను భావితరాలకు చాటిచెప్పేందుకు, ఆయన స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టేందుకు హొళగుందలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపాతి, యారిస్వామి, డీడీ వెంకటేష్ , అంజి , మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్ , కురువ మల్లి , ముల్లా మొయిన్ , వడ్డే యారిస్వామి , కోగిలతోట శేషిరెడ్డి , యువ నాయకులు ల్యాబ్ గిరి, రారాయి సిద్ధు, హెసాన్, బి. మంజు, బి. వీరేశ్, ఇబాదుల్లా తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగజ్జనని నగర్ లో రోడ్లు డ్రైనేజీలు వెయ్యాలని ప్రజలు నిరసన తెలిపారు.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ఆరవ వార్డు జగజ్జన నగర్ లో డ్రైనేజీ రోడ్లు వేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6.వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తుననిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా 6.వ.వార్డు ప్రజలు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో జగజ్జనని నగర్ ఏర్పాటు పై పది సంవత్సరాలు కావస్తుంది. కానీ ఇంతవరకు రోడ్లు డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సైడ్ కాలువలు లేక డ్రైనేజీ మొత్తం రోడ్ల మీదకి వదిలి వేయడం వలన మలమూత్రాలలో తిరుగుతూ ప్రజలకు త్రీవ ఇబ్బందులు గురవుతున్నారు. నగర నడిబొడ్డులో ఉన్న ఆరో వార్డు ప్రజలు ఏం పాపం చేశారో అర్థం కావడం లేదు. మున్సిపాలిటీకి ఇంటి పన్నులు కుళాయి పన్ను లు కడుతూ ఉన్నా గాని. కాలనీలో రోడ్లు వేయకపోవడం డ్రైనేజీ లేకపోవడం చాలా అమానుషం పెద్దలు గౌరవనీయులు స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ , కలెక్టర్ మేడం ఒకసారి జగజ్జనినగర్ ఏరియాలో మీరు పర్యటించాలని అక్కడి సమస్యలు తెలుస్తాయని చెప్పి ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే ఎన్నోసార్లు కమిషనర్ దృష్టికి తీసుకుపోయిన గాని సమస్యను పరిష్కరించలేదు. రోడ్లు డ్రైనేజీ వేసి ప్రజలను ఆదుకోవాలని కోరుకుంటున్నారు. ఇక్కడ ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనాలు సాగిస్తున్నారు. వారికి ఇంటి పన్నులు కులాయి పన్నులు వేసి ఆ పన్నులతోనే ఆరో వార్డు అభివృద్ధి చేయొచ్చని చెప్పి కోరుకుంటున్నాము అక్కడి ప్రజలు రోడ్లు డ్రైనేజీలు లేక నరకం అనుభవిస్తున్నాము మంత్రి గారి నియోజకవర్గం కాబట్టి అభివృద్ధి ఎంతో చెందుతుందని ఆశిస్తున్నాము. కానీ ఇంతవరకు అభివృద్ధి చెందకపోవడం చాలా అన్యాయము. విశ్వసర్పాలతో జీవనం సాగిస్తున్న ఆరవ వార్డు ప్రజలు దయచేసి కలెక్టర్ మేడం వెంటనే అధికారులను పంపించి అక్కడి ప్రజల బాధలను విచారించి ప్రజలకు తగిన రీతిలో న్యాయం చేయాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సుకూర్ భాష (ట్రాక్టర్ ) ఎస్. షరీఫ్ భాష, గౌడ్, మహిళలు ఆరవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విజయం గమ్యం కాదు..
## ఉన్నత లక్ష్యాలకు తొలి అడుగు: కలెక్టర్ రాజకుమారి.

- సబ్జెక్టుపై పట్టు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతోనే శిఖరాగ్రాలకు చేరుకోవాలి.
- ప్రతిభావంతులైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఘన సత్కారం.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఒక విజయం వద్దే ఆగిపోకుండా, దానిని మరిన్ని విజయాలకు పునాదిగా మలుచుకుని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ప్రశంసాపత్రాలు, మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి విజయాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు కేవలం పరీక్షల ఫలితాలకు మాత్రమే పరిమితం కాకుండా, భవిష్యత్ జీవితానికి బలమైన పునాది కావాలని ఆకాంక్షించారు. గురుకుల విద్యాసంస్థల్లో చదివి పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 12 మంది, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులతో పాటు ఏపీ మోడల్ స్కూల్, బీసీ వెల్ఫేర్ విద్యాసంస్థలకు చెందిన మరో ఐదుగురు విద్యార్థులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం విద్యా, ఉద్యోగ రంగాల్లో పోటీ తీవ్ర స్థాయికి చేరుకుందని, కేవలం మార్కులు సాధించడం మాత్రమే కాకుండా సబ్జెక్టుపై లోతైన అవగాహన, విశ్లేషణాత్మక దృష్టి, నిరంతర అధ్యయన తపన అవసరమని పేర్కొన్నారు. బట్టీ పట్టే విధానానికి బదులుగా ప్రతి అంశాన్ని అర్థం చేసుకుంటూ నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రశ్నించే విద్యార్థే నిజమైన విద్యార్థి అవుతాడని, జిజ్ఞాసే విజయానికి మూలమని చెప్పారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పరిణామాలు, దేశ-విదేశాల్లో చోటుచేసుకుంటున్న మార్పులపై అవగాహన పెంపొందించుకోవాలని, నిరంతరం తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. విద్యలో విజయం సాధించినప్పటికీ వినయాన్ని కోల్పోకూడదని, అపజయాలు ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా వాటిని పాఠాలుగా స్వీకరించి మరింత బలంగా ఎదగాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టం, త్యాగాలు విద్యార్థుల విజయాలకు పునాది కావాలని, వారి ఆశయాలను సాకారం చేయాలనే బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం జీవితంలో ఉన్నత శిఖరాలకు చేర్చగలవని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు హాబీలు, క్రీడలు, లైఫ్ స్కిల్స్‌ను అలవర్చుకోవాలని, పుస్తక పఠనం, మొక్కల పెంపకం, ఈత, కరాటే వంటి కార్యకలాపాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని వివరించారు. అలాగే నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం వంటి సాఫ్ట్ స్కిల్స్ ఆధునిక ప్రపంచంలో అత్యంత కీలకమని తెలిపారు. తమతో పాటు వెనుకబడిన సహ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి మార్గదర్శనం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వ్యక్తిగత విజయంతో పాటు సమాజాభివృద్ధికి కూడా తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలను మరింత ఉన్నత లక్ష్యాలకు పునాదిగా మలుచుకుని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లల విజయాల వెనుక తల్లిదండ్రులు అందించిన సహకారం, ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం అమూల్యమని పేర్కొంటూ వారందరికీ కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రకృతి ఙ ప్రగతికి చోదక శక్తి

పల్లె వెలుగు:ప్రకృతి రక్షణ ప్రజల సంరక్షణపచ్చని చెట్లే ప్రగతికి బాటలుప్రకృతి జీవ ప్రదాత ప్రకృతి ప్రగతికి పురోగతికి చోదక శక్తిసహజ వనరును రక్షిద్ధాంస్వయం స్వమృద్ధి సాదిద్దాం.మానవుని అనాలోచిత చర్యలు పెరుగుతున్న వాతావరణ వైపరీత్యాలు ఉద్రుతమౌతున్న విపత్తులు కాలుష్యమౌతున్న ప్రకృతిమానవ స్వార్ధానికి విధ్వంస మౌతున్న ప్రకృతిస్వార్ధపు నీడలో ప్రకృతివిలపిస్తోందిమనిషిచేసేగాయాలకు ధరణీ తల్లడిల్లుతోంది.పచ్చని అడవులు కాంక్రీట్ వనాలుగా మారుతుంటేభవిష్యత్తు తరాల మనుగడప్రశ్నార్ధకమవుతుంది.దేశాల మధ్య పోటీ ప్రపంచీకరణ సాంకేతీకరణకార్పోరేటీకరణ వాణిజ్యవాధంప్రకృతి పర్యావరణ పతనానికి హేతువైపరిశ్రమలు వెదజల్లేఘన ద్రవ వాయువులతో నీరు నేల కాలుష్యమైమానవ మనుగడ ప్రమాదకరమైంది.విశ్వ జనావళికి వైరస్ లే సంపద అవుతే అనారోగ్యమే ఆస్తి అయ్యింది.విచ్చల విడి ప్లాస్టిక్ వినియోగ వరదల ప్రవాహాన్ని అడ్డుకొనిజల ప్రళయంతో జనం విల విలమానవుని విచక్షణ రహిత ప్రవర్తనప్రకృతినికబళిస్తుంది.మానవాళి దురాశజీవవైవిద్యానికి చేటుఓ పౌరుడా ఇకనైనా మేలుకో ప్రకృతి రక్షణ నీ ప్రథమ కర్తవ్యంగా ఎంచుకోప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనే మన లక్ష్యం కావాలి.చెరువుల కబ్జాలతోవిలాస వంతమైన విల్లాలతోప్రకృతిని నాశనం చేస్తూభూతాపం పెంచే చర్యలు మానుకోవాలిప్రకృతి పర్యావరణం పట్ల జనం అవగాహన చైతన్యం పెంచుకొవాలి.చేయి చేయి కలుపుదాం ఊరూరా మొక్కలు నాటుదాం.నీటి చుక్కను పొదుపుగా వాడుదాం.నీల తల్లి ఋణం తీర్చుకుందాం.కాలుష్య రహితసమాజస్థాపనకైముందుకు సాగుదాం.ప్రకృతి పర్యావరణ రక్షణకైపౌర సమాజం ఉధ్యమించాలి.అవగాహన చైతన్యంతోజన జాగృతికై ఉపక్రమించాలి.ప్రకృతి ఉద్ధరణ ఉద్యమంగా కొనసాగాలి. నేదునరి కనకయ్యఅధ్యక్షులుతెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరంతెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్(జూన్5 ప్రపంచ పర్యావరణ
దినోత్సవం సందర్భంగా)



వెన్నుపోటుకు రెండేళ్ళు...రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్ర బాబు ప్రభుత్వం... ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ...

# ఉమ్మడి మేనిఫెస్టో ప్రతుల దహనం.. వైసీపీ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ వైసీపీ శ్రేణుల ఆగ్రహం వ్యక్తం చేశాయి. నంద్యాల పట్టణం సాయి బాబా నగర్ డా. వైఎస్సార్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో ప్రతులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమెల్సీ ఇస్సాక్ బాష ఆద్వర్యంలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, శ్రీశైలం నియోజక వర్గ పరిశీలకుడు పి.పి మధుసూదన్, ఈసీఎస్ మెంబర్ కల్లూరి రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు కార్యకర్తలు దహనం చేశారు. ముందుగా డా వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... 2సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, పేదల నడ్డి విరిచే విధంగా దేశంలోనే అత్యధికంగా ఆంధ్రరాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయని అందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సిగ్గుతో తలదించుకొనే పరిస్థితి వచ్చిందన్నారు. మహానేత పేదలపాలిటి పెన్నిదిగా నాడు అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పేదల ఆరోగ్యానికి భరోసా లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి తప్ప కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల



సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు వైఎస్ జగన్ మోహన్రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలకు తోడుగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని రాష్ట్రంలో సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమం అందిస్తామని చెప్పిన వాగ్దానాలు, హామీలు ఎక్కడికి పోయాయని ముఖ్యంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అనునిత్యం మీడియా సమావేశాలు పెట్టి రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడకపోగా కేవలం జగన్మోహన్రెడ్డి నామస్మరణ చేయడం తప్ప మరోకటి లేదని ఎద్దేవాచేశారు. వైసీపీ నాయకులపై కేసులు, దివంగత నేతల వైఎస్సార్ విగ్రహాన్ని ద్వసం చేయడం, శిలాఫలకాలను పలగులగొట్టడం చేశారే తప్ప ఈ రెండు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అప్పుల్లో, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంలో, పేదల నడ్డి విరవడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ మాత్రమే చేశారని తీవ్రంగా విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని భరోసా కల్పించలేదన్నారు. విద్యాశాఖ మంత్రి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను,



విద్యాసామాగ్రిని సకాలంలో అందించ లేకపోయారన్నారు. ఏదోసాధిచాం అంటు ప్రగల్బాల్ పలుకుతూ సైకిల్ యాత్ర చేయమని పిలుపునిచ్చారు. గర్వంగా రోడ్లపైకి వచ్చి సైకిల్ యాత్ర చేయాలని పిలుపునిచ్చారని, మీ సైకిల్ ను ప్రజలు తుక్కు తుక్కు చేసేందుకు, పంచర్ చేసేందుకు ఎదురు చూస్తున్నారని విమర్శించారు. వంట గ్యాస్ ధరలు పెంచారని ఇళ్లలో వంట చేసుకొనేందుకు ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని, అయితే చంద్రబాబు నాయుడు మాత్రం గ్యాస్ స్టవ్ వెలిగించకుండా వంట చేయడం ఎలాగో చెప్పాలని ఎద్దేవా చేశారు. ఇది ఎంతో హస్యాస్పదంగా ఉందన్నారు. చెప్పి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ...రెండు సంవత్సరాలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇది దుర్దినంగా భావిస్తున్నామన్నారు. ప్రజలంటే కూటమి ప్రభుత్వానికి విశ్వాసం లేదని విమర్శించారు. ప్రజలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాల కంటే ఎక్కువగా కూటమి



పార్టీ ఇస్తుందని నమ్మి ఓట్లేసి అధికారం ఇచ్చారని, నేడు ఆ హామీలను నెరవేర్చలేదని, ప్రజలు తాము మోసపోయామని, తప్పు చేశామని ఎంతో భాదపడుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారి, దాదాపు 4లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల వైపు పయనింపజేస్తున్నారని విమర్శించారు. అమరావతి నిర్మించలేదని, పోలవరం ప్రాజెక్ట్ ఊసేలేదని విమర్శించారు. కేవలం భజన పత్రికల్లో భజన తప్ప ఏమి లేదని, ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యదర్శి రత్నబాబు చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నీ సా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు విజయశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేశ్వరరెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టి.వి రమణ, జిల్లా కార్యదర్శులు శివనాగిరెడ్డి, దేవనగర్ బాష నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, నంద్యాల లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, బొల్లెద్దుల రవికుమార్, హుసేనమ్మ, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**● ఆం.ప్ర.రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ వెల్లడి ● దళిత నేత "కదిరికోట ఆదెన్న" ఏర్పాటు చేసిన విందుకు ● హాజరైన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్, ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం దాసు**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 4 దళితులు రాజకీయ చైతన్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల (ఎస్సీ) కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 8:00 గంటలకు ఎమ్మిగనూరు నియోజకవర్గ దళిత నాయకులు,డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న ఆహ్వానం మేరకు పట్టణంలో ఎస్సీ కాలనీ, ఎం.బి.చర్చి దగ్గర కదిరికోట ఆదెన్న స్వగృహంలో... ఏర్పాటు చేసిన "తేనీటి" విందుకు ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్, ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు) లు హాజరయ్యా రు. ఎస్సీ కమిషన్ చైర్మన్ మొదటిసారిగా ఎమ్మిగనూరుకు రావడంతో దళిత నేతలు భారీ ఊరేగింపు నిర్వహించి



ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా బాణాసంచా పేలుస్తూ... పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, దరసం బేడ, బుడగ జంగం సంఘాల నేతలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు,మహిళలు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం ఎస్సీ కమిషన్ చైర్మన్ తో ప్రత్యేకంగా భేటి అయ్యి దళిత,గిరిజనులకు ప్రతి గ్రామంలో స్మశాన వాటికలకు భూములు కేటాయించాలని కోరారు. బేడ, బుడగ జంగాలు జీవో నం. 144 ను రద్దు పరచి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని విన్నవించారు. ఎమ్మిగనూరులో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో డా.బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. డిమాండ్ల పరిష్కారంనకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడానికి ఎస్సీ కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ ను ఎమ్మిగనూరు మండల తహసిల్దార్ శ్రీనివాసులు, పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె కంటి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ బేడ,బుడగ జంగం నాయకులు రుద్రాక్షల దస్తగిరి, రుద్రాక్షల పెద్దయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహదేవ్ మాదిగ, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్,కెవిపిఎస్ నాయకులు సుమాల ఆంథోని,సప్పోగు తిమ్మన్న, సుమాల రాజు, కలుగొట్ల రాజా రమేష్, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, కోసిగి,ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ అధికారులు వర ప్రసాద్,శివశంకర్, జాగృతి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని, ఉపాధ్యాయులు కదిరికోట సుప్రసాద్, ఎరుకల కృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల భద్రతకేది భరోసా?

**☛నంద్యాలలో ఘనంగా భారత జాతీయ మహిళా సమాఖ్య 72వ వార్షికోత్సవం .**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులు, పసిబాలికలపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులు, అమానుష అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని భారత జాతీయ మహిళా సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళా సమాఖ్య 72వ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్‌లో గల సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం మహిళా సమాఖ్య పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి మాట్లాడుతూ.. నేడు సమాజంలో ఆరు నెలల పసికందు నుండి పండు ముసలి వరకు ఎవరికీ ఎక్కడా భద్రత లేని దారుణమైన అరాచక పరిస్థితులు తాండవిస్తున్నాయని దుయ్యబట్టారు. చదువుకునే విద్యార్థి దశ నుండి మొదలుకొని ఉపాధి, కూలీ పనులు చేసుకునే మహిళల వరకు ప్రతి ఒక్కరూ తాము పనిచేసే చోట నిరంతరం వేధింపులకు, వివక్షకు గురవుతూ అభద్రత మధ్య బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం, రక్షణ అంటూ వేదికలపై కేవలం కాగితాలకే పరిమితమయ్యే మోసపూరిత హామీలు గుప్పిస్తున్నాయే తప్ప, ఆచరణలో కల్పిస్తున్న రక్షణ శూన్యమని విమర్శించారు. చట్టాలు ఎన్ని తెచ్చినా క్షేత్రస్థాయిలో అఘాయిత్యాలు ఆగకపోవడం ప్రభుత్వాల చేతగానితనానికి నిదర్శనమని, పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్లే నేరస్థులకు భయం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

?మహిళలు, పసిపిల్లలపై జరుగుతున్న ఇటువంటి ఘోరాలను అరికట్టడానికి కేవలం చట్టాలు, జీవోలు మాత్రమే సరిపోవని.. ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు




అధికారులు కఠినంగా వ్యవహరించడంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదిలినప్పుడే మహిళలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ 72వ వార్షికోత్సవ సమర శంఖారావంతో పాలకుల కళ్లు తెరిపించేలా, మహిళల హక్కుల కోసం మరింత ఉధృతంగా పోరాటాలు చేయడానికి సమాఖ్య సిద్ధమవుతోందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కార్యదర్శి సుశీలమ్మ పద్మ. సునీత మేరీ రంజాబి మౌలాలమ్మ లలిత విజయశాంతి మహిమన్ జిల్లా నాయకురాళ్లు,. ప్రతినిధులు.... పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌గా ఎంపికై గజ్జెహాళ్లికి గర్వకారణమైన హాచోళ్లి గణేష్



హోళగుంద పల్లె వెలుగు జూన్ 04 హొళగుంద మండలం గజ్జెహల్లి గ్రామానికి చెందిన హాచోళ్లి గణేష్, తల్లిదండ్రులు హాచోళ్లి మల్లేశప్ప, మీనాక్షి దంపతుల కుమారుడు, భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. పట్టుదల, క్రమశిక్షణతో సన్నద్ధమైన గణేష్ కఠినమైన శారీరక, వైద్య పరీక్షలతో పాటు ఇతర ఎంపిక ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసి ఈ ఘనత సాధించాడు. ఈ వార్త తెలియగానే గజ్జెహల్లి గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.గ్రామ పెద్దలు, యువకులు, స్నేహితులు గణేష్‌ను అభినందిస్తూ, అతని విజయాన్ని గ్రామ యువతకు ఆదర్శంగా అభివర్ణించారు. దేశ రక్షణ కోసం తమ కుమారుడు భారత సైన్యంలో అడుగుపెట్టడం ఎంతో గర్వంగా ఉందని తల్లిదండ్రులు మల్లేశప్ప, మీనాక్షి సంతోషం వ్యక్తం చేశారు.గణేష్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని దేశానికి సేవ చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ జన్మదిన వేడుకలు

**ప్యాపిలిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు**



పల్లెవెలుగు-ప్యాపిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్ జన్మదిన వేడుకలను ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య కేక్ కట్ చేసి, నాగేశ్వరరావు యాదవ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు రాంపురం నాగేశ్వరరావు, తెలుగు యువత నాయకులు కోదండరామయ్య యాదవ్, ఆర్సీ మద్దిలేటి, కంబగిరి రాముడు, ఓబులేసు, వెంగళంపల్లి రమేష్ యాదవ్, బలరాముడు పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధం 60,000 ఆస్తి నష్టం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 4 : బండి ఆత్మకూరు మండలంలో పంట పొలాలలో



వట్టి కోయ్యలు కాలుస్తూ ఉండగా ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు చెలరేగి గడ్డివామి పూర్తిగా కాలిపోయిన సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. రైతులు తెలిపిన సమాచారం మేరకు పార్నపల్లి గ్రామానికి చెందిన నర్ల ప్రభాకర్ రెడ్డి అనే రైతు గడ్డివాము ప్రక్కన ఉన్న పొలాల కొయ్యలు కాలుస్తూ ఉండగా నిప్పురవ్వలు గడ్డివామీపై పడ్డాయి. ఈ కారణంగా నిప్పురవ్వలు గడ్డివామీపై పడి మంటలు చెలరేగి గడ్డివామి పూర్తిగా కాలిపోయింది. దీనివల్ల 60 వేల రూపాయల ఆస్థి నష్టం సంభంధించిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు నర్ల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీల విద్యాభివృద్ధి కోసం కృషి

● చంద్రబాబు హయాం లోనే మైనారిటీల సంక్షేమం ●
మైనారిటీ,న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ● ఎస్ ఎస్ సి, ఇంటర్ లో
అత్యుత్తమ మార్కులు సాధించిన మైనారిటీ విద్యార్థులకు సన్మానం



అమరావతి జూన్ 04. పల్లె వెలుగు:మైనారిటీల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా కృషి చేస్తున్నదని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో పదవ తరగతి, ఇంటర్ విద్యలో అత్యుత్తమ మార్కులు సాధించిన మైనారిటీ విద్యార్థులను గురువారం మంత్రి సన్మానించి ఆశీర్వదించారు. వెలగపూడి సచివాలయం మూడవ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్య తోనే తాము అనుకున్న ఉన్నత స్థాయికి యువత ఎదిగి దేశ నిర్మాణ ప్రక్రియలో పాలుపంచుకోగలరని అన్నారు. మైనారిటీ కుటుంబాల్లో విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇటీవలనే వక్ఫ్ బోర్డు ద్వారా తాలిం ఏ హునర్ పథకం క్రింద కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్ విద్య కోసం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభగలిగిన 250 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మైనారిటీ కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఉచిత డీఎస్సీ శిక్షణ, పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మైనారిటీల సంక్షేమ శాఖ ఇంచార్జ్ సెక్రటరీ సూర్య కుమారి, మైనారిటీ కార్పొరేషన్ ఎండి యకూబ్ భాష, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి శేఖర్, డిడి సరోజినీ, అధికారులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరాచక పాలన వైసీపీ ది

## అభివృద్ధి పాలన అంటేనే తెలుగుదేశం పార్టీ పాలన.




ఆదోని (పల్లె వెలుగు): అరాచక పాలన వైసిపిది అభివృద్ధి పాలన తెలుగుదేశం పార్టీది ఐదు సంవత్సరంలో చెయ్యని అభివృద్ధి వైసీపీ పార్టీ రెండు సంవత్సరముల్లో అభివృద్ధి అంటే ఆంధ్ర రాష్ట్రాన్ని చూపించే తెలుగుదేశం ఎక్కడ గొడ్డలి పార్టీ వైసీపీది సంస్కారం పార్టీ తెలుగుదేశం పార్టీది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతో మాత్రం సాధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కానీ అలాగే రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే అది టిడిపి తోనే సాధ్యం 2014 నుంచి 19 వరకు ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని క్యాపిటల్గా ప్రకటించారు అలాగే హీరో కియా ఇలాంటి ఎన్నో కంపెనీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుంది 2019 నుంచి 2024 వరకు వైసిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి యువతకు ఉపాధి ఎన్ని తెచ్చినారు చూపించండి ఐదు సంవత్సరములు అరాచకాలు దౌర్జన్యాలు భూ కబ్జాలు తప్ప మీరు చేసింది ఏమీ లేదు ఐదేళ్లలో ఆంధ్ర రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక పోయింది అభివృద్ధి అంటే అర్థం తెలియని దేశంలో ఏదైనా ఒక పార్టీ ఉందంటే అది వైసీపీ పార్టీ మాత్రమే దేశ రాజకీయాల్లో అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ అని గుర్తింపు తెచ్చుకునే దిశగా ఈరోజు చంద్రబాబు నాయుడు లోకేష్ పని చేస్తున్నారు అది చూసి తట్టుకోలేక రపరపా అని కొడ్డలి చూపిస్తూ అసూయ పడుతున్నారు సంస్కారం లేని నాయకులు మీరు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరములు ఎంతో అభివృద్ధి చెందింది ఎన్నో కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నాయి అంతేకాదు శాశ్వత రాజధానిగా అమరావతిని రూపకల్పన మారుస్తున్నారు, రాయలసీమలో ఎన్నో కంపెనీలు వస్తున్నాయి ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన పెట్టుబడి 26% వచ్చినాయి, అంటే విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు శ్రమ, ఇప్పుడు రెండేళ్ల పాలన లో అరాచకం జరిగిందని రోడ్డు మీద వస్తున్నారు సిగ్గు అనిపించటం లేద మీకు, ఆంధ్ర రాష్ట్రాన్ని సముద్రంలో కలిపే పని చేస్తున్నారు, కానీ మా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టాలని ఆలోచనలు చేస్తున్నారు ఇది తెలుగుదేశం పార్టీ ఆశయం అని అన్నారు.

# ఆదోని పట్టణంలోని రేషన్ షాప్ లో సక్రమంగా రేషన్ మరియు నిత్యవసర సరుకులు అందించాలి

## డివైఎఫ్ఐ పట్టణ నాయకులు.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని రేషన్ షాపుల నందు సక్రమంగా రేషన్ మరియు నిత్యవసర సరుకులు అందించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోనే అన్ని రేషన్ షాపులో నందు కేవలం నాలుగైదు రోజులు మాత్రమే అందిస్తున్నారని అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర సరుకులు కొన్నిటికి మాత్రమే పరిమితమయ్యారు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ అందించాలి అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రకంగా ప్రజలకు సక్రమంగా రేషన్ అందించే విధంగా చూడాలని కోరారు. లేకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కార్యదర్శి మోహన్ ,వెంకటేష్ ,నాగరాజు పాల్గొన్నారు.

# ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు

## రసాయన రహిత వ్యవసాయమే జీవనాధారం




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 4: కౌలు గుర్తింపు కార్డులతో రైతులకు సాగు హక్కులు ప్రయోజనాలు చేకూరుతాయని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. గురువారం పార్లపల్లి గ్రామంలో ధర్తీమాత బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో 1050 మంది కౌలు రైతులు ఉన్నారని వారు కౌలు గారు హక్కుల చట్టంపై కౌలు రైతులు భూ యజమానులు అవగాహన కలిగి అర్హులైన ప్రతి కౌలు రైతు ఆధార్ పట్టాదారు పాసుపుస్తకంతో సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది లేదా గ్రామ రెవెన్యూ అధికారి చే కౌలు గుర్తింపు కార్డు పొందవచ్చునని, గుర్తింపు కార్డుల వల్ల ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు, ఎరువులు పొందడానికి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలు అమ్ముకోవడానికి పంట నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారం పొందడానికి పంటల భీమాకు అర్హులవుతారని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో విజ్ఞప్తి చేశారు.

### రసాయనాలకు స్వస్తి పలకాలి..
### సేంద్రీయ వ్యవసాయం చేయాలి

జీవితంలో అత్యంత ప్రధానమైనది ఆహారం. ఆహార పంటలకు మూలం వ్యవసాయం. వ్యవసాయంలో రసాయనాలు ఉపయోగించకుండా పండించిన ఆహార ధాన్యాలు మనిషి మనుగడకు మూలం. వ్యవసాయంతో పాటు రకరకాల కూరగాయలు, ఆకుకూరలు,పండ్ల చెట్లు,ఔషధ మొక్కలు, చిరుధాన్యాలు,తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు పండించడం వ్యవసాయానికి అనుబంధం కావాలి. చిన్న సన్నకారు రైతులు సమూహాలుగా సహకార బృందాలుగా ఏర్పడి మోనోకల్చర్ వదిలి బహుళ పంటల వ్యవసాయానికి నాంది పలికితేనే రైతులు ఆర్థికంగా లబ్ధి పొందగలుగుతారని వ్యవసాయాధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. ధర్తీ బచావో, మాతా బచావో అభయాన్ కార్యక్రమంలో భాగంగా రైతులు సేంద్రియ వ్యవసాయం చేసి భూమి యొక్క ఆరోగ్యాన్ని పెంచాలని నీళ్లలో సేంద్రీయ గర్భం సూక్ష్మ పోషకాలు పెంపొందించాలని ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన డ్రై షోయింగ్ పద్ధతిలో వరి సాగు చేసుకోవాలని ఏవో సూచించారు. తద్వారా నీరు, కూలి ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. అనంతరం సబ్సిడీ పై జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్నపల్లె వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత,పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్,నంద్యాల జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు నరసింహులు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# టెంకాయ మీద 620 సూక్ష్మ చిత్రాలు.

**నంద్యాల బ్యూరో. జూన్ 05 .(పల్లె వెలుగు ):** నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న



చింతలపల్లె కోటేష్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని వినూత్నంగా టెంకాయ చుట్టూ 620 సూక్ష్మ చిత్రాలను మైక్రో బ్రష్ లతో, వాటర్ కలర్ పెయింటింగ్స్ తో అద్భుతంగా వేశారు. ఈ చిత్రాన్ని 6 గంటల సమయంలో వేసి మంచి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో పర్యావరణం సమతుల్యంగా ఉంటే ఎలా ఉంటుందో చూపించాను. పర్యావరణం మార్పులు సంభవించి క్షామం (కరువు )ఎలా ఉంటుందో చూపించాను. పచ్చని చెట్లు, ప్రశాంత వాతావరణం, కొండలు, కోనలు, ఎగిరే గువ్వలు, పక్షులు, జంతువులు, పశు వులు ఎంతో స్వేచ్ఛ గా వున్నట్లు, నది జలాలు, నీటిలో నివసించే జల చరాలు ఉన్నట్లు, ఇలాంటి ప్రకృతి సోయగాన్ని చూసి వనదేవత ఎంతో సంతోషంగా చిరునవ్వు తో వున్నట్లు వేసాను. అలాగే పర్యావణం బాగా లేకుంటే క్షామం ( కరువు )ఎంత భయంకరం గా వుంటుందో చూపించాను. ఎండిపోయిన చెట్లు, నరికి వేసిన చెట్లు, వన్య ప్రాణులకు చెట్లు లేక, నీడ లేక, నీరు లేక, ఆహారం లేక అలమటించి పోయి వనదేవత కు మొర పెట్టుకున్నట్లు, చనిపోయిన వన్య ప్రాణులు,మనుషులు ఇలా ఎన్నో మృత దేహాలు వున్నట్లు వీటిని చూసి వనదేవత కన్నీరు పెడుతూ చేతులు జోడించి మనుషుల్లారా ఇకనైన మారండి. పర్యావరణాన్ని కాపాడండి చెట్లను పెంచండి, ప్రతి నీటి చుక్కను వృధా కానీయకండి అని వేడుకున్నట్లు వేసాను. పర్యావరణం అనేది మన చుట్టూ వున్నా సహజ వాతావరణం ఇందులో గాలి, నీరు, భూమి, చెట్లు, పక్షులు, పశువులు, జంతువులు, మానవులు ఇలా అన్ని భాగమై వున్నాయి. ప్రతి ఒక జీవరాశికి పర్యావరణమే జీవన ఆధారం. కాని మనషులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పర్యావణాన్ని నాశనం చేస్తున్నారు. చెట్లను నరికివేస్తున్నారు. విపరీతంగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమికి హాని కలిగిస్తున్నారు. ప్రతి సంవత్సరం 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమ్మీద, నీటి మీద ప్రవేశిస్తున్నాయని పరిశోధకులు అంచనా వేశారు. వాతావరణంలో పెద్ద మార్పులు వచ్చింది. వేసవిలో ఇప్పుడు చూస్తున్న ఉష్ణగ్రత 45 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు వస్తువుంటే పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో చూస్తున్నాం. అత్యంత వేడిమి తట్టుకోలేక ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి లక్షలాది మనుషులు చనిపోతున్నారు. ఈ సంవత్సరం మన భారత దేశంలో 30 వేల మంది పైగా మరణించారని అంచనా వేశారు. పర్యావరణం



పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజలు కూడా భాగస్వామి కావాలి. విపరీతంగా చెట్లు పెంచాలి. ప్రతి నీటి చుక్కను వృధా చేయకూడదు. పర్యావరణం పచ్చగా ఉంటేనే జీవన విధానం బాగుటుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వినూత్నంగా చిత్రాలు వేస్తూ వుంటాను ఈ సారి బొచ్చు వలచిన టెంకాయ మీద వేసాను. జూన్ 5 వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం వేసాను.

# మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ వారికి శిక్షణ

పల్లె పెరుగు దినపత్రిక గడివేముల లోని స్థానిక







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గడివేముల మండలంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న వంట ఏజెన్సీ వారికి గురువారం రోజు శిక్షణ నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు ఈ శిక్షణా కార్యక్రమానికి విజయవాడ నందు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన లక్ష్మీ కుమారి ఆర్పీగా వ్యవహరించారు ఈ శిక్షణలో వారు వంట చేసేటప్పుడు నిర్వహించవలసిన పరిశుభ్రత పాటించడము, వంటలో నాణ్యమైన కూరగాయలు ఉపయోగించడము, వంట చేసేవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడము, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవడం తదితర అంశాలను వివరించారు, అనంతరము మండల తహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను వంట చేసేటప్పుడు పాటించాలని, మధ్యాహ్న భోజనాన్ని బడి పిల్లలు తింటారు కాబట్టి అతి జాగ్రత్తగా వంట చేయాలని, దీనివల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ విద్యలో చురుకుగా ఉంటారని, ఇదంతా వంట ఏజెన్సీల వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరము భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రవికిరణ్ మాట్లాడుతూ వంట చేసేటప్పుడు గ్యాస్ స్టవ్ కానీ గ్యాస్ సిలిండర్ కానీ జాగ్రత్తగా చూసుకోవాలని ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వవద్దని మరియు గ్యాస్ ప్రమాదాలు ఎలా జరుగుతాయి వాటిని ఎలా నివారించాలి అలాగే గ్యాస్ ను ఎలా ఆదా చేయాలి అనే సూచనలు సలహాలు ఈ సందర్భంగా వంట ఏజెన్సీ వారికి వివరించారు అనంతరం మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్ వివరించిన విధంగా మరియు రవి కిరణ్ తెలిపిన విధంగా వంట విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, మెనూ పాటించాలని కోరారు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు వంట చేయటాన్ని అదృష్టంగా భావించాలని, వంటనూరుచికారంగా విద్యార్థుల సంతృప్తిగా తినే విధంగా చేయాలని సూచించారు. అనంతరము వంట ఏజెన్సీ వారికి వంటల పోటీలు నిర్వహించారు, ఈ పోటీలో విజేతలుగా నిలిచిన ముగ్గురికి బహుమతులను అందజేశారు, ఇందులో మొదటి బహుమతిని గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంట నిర్వాహకురాలు సలిమా బి గెలుపొందారు, రెండవ బహుమతి పైబోగుల ప్రాథమిక పాఠశాల వంట నిర్వాహకురాలు దేవమ్మ గెలుపొందారు, మూడవ బహుమతి సోమాపురం ప్రాథమిక పాఠశాల వంట నిర్వాహకురాలు మహేశ్వరి గెలపొందారు.

# అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు 34 కోట్ల రూపాయలు కేటాయించాలని సిపిఐ మెమోరాండం



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా అలగనూరు రిజర్వాయర్ కు ఏర్పడిన గండిని పూడ్చి మరమ్మతులు చేయడానికి 34 కోట్ల రూపాయలు మంజూరు చేసి నందికొట్కూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేస్తూ సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు కె.రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు 04-06-2026న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను రాష్ట్ర సచివాలయం లో కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆనాటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు ఎస్ఆర్బిసి కాలువ సాగునీటి స్థిరీకరణకై 3 టీఎంసీల సామర్థ్యంతో అలగనూరు రిజర్వాయర్ను శంకుస్థాపన చేయగా 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. 2017లో రిజర్వాయర్కు పడిన గండిని పూడ్చేందుకు 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 3 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో సిద్ధమైనప్పటికీ తర్వాత ప్రభుత్వం మారడంతో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో నిర్లక్ష్యం చేయడం వల్ల అది నేటికీ 34 కోట్ల రూపాయలకు చేరింది. అనేక సంవత్సరాలుగా రిజర్వాయర్కు గండిపడడం వల్ల నీటిని నిలువ చేయలేని పరిస్థితి ఏర్పడిందని తిరిగి ఈ ప్రభుత్వంలోనైనా రిజర్వాయర్ గండిని పూడ్చడం వల్ల నందికొట్కూరు పట్టణానికి చుట్టుపక్కల ప్రాంతాలకు త్రాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై రిజర్వాయర్ నిండటం వల్ల చుట్టుపక్కల శ్రీభూముల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్ల ద్వారా రైతుల కు వ్యవసాయంకు ఉపయోగపడటం తో పాటు 150 మత్స్యకార కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సా నుకూలంగా స్పందించి తప్పకుండా రిజర్వాయర్ గండిని పూడ్చి మరమ్మతులుచేపట్టెందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రంగన్న తదితరులు పాల్గొన్నారు..

## క్షేత్రస్థాయిలోఅస్వస్థతకుగురై కుప్పకూలిఉపాధికూలి మృతి.



దొర్నిపాడు, జూన్:04, పల్లె వెలుగు న్యూస్ క్షేత్రస్థాయిలో ఉపాధి పనులు చేస్తూఅస్వస్థతకు గురైబాలయ్య అనే ఉపాధి హామీ కూలి మృతి చెందిన ఘటన నంద్యాల జిల్లా దొర్ని పాడు మండలం లో గురు వారం చోటుచేసుకుంది వివరాల్లోనికి వెళితేతోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం డబ్ల్యూ, కొత్త పల్లె గ్రామానికి చెందిన బాలయ్య,(34) జాబ్ కార్డ్ నెంబర్( 020587) అనే వ్యక్తి దినచర్యలో భాగంగా ఉపాధిపనికి వెళ్లారు.గ్రామ శివారులో జరుగుతున్న సీమెంట్ కాలువ పనులకు వెళ్లాడు.పూడిక తీత పనులను ముగించుకొని పనిచేస్తూ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యి కుప్ప కూలి పోయారు. గమనించిన తోటి కూలీలు వెంటనే ప్రథమ చికిత్స అనంతరం దగ్గర లోనీ కొత్త పల్లె. ప్రాథమిక అరోగ్య కేంద్రానికి తరలించారుఅప్పటికే మృతి చెందినట్లు పరీక్షించిన వైద్యులు తెలిపారు.పర్యవేక్షణలో ఎఫ్ ఎ సుబ్బరాయుడు,ఎంపీడీఓ. సావిత్రి, ఏ పి ఓ హనీఫ, టెక్నికల్ అధికారులకుసమాచారము అందజేయగా వారు సంఘటన స్థలానికి చేరుకొని బాలయ్య, మృతి పై ఉపాధి కూలీలతో ఆరా తీశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు, బాలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

# కూటమి ప్రభుత్వ నయవంచనకు రెండేళ్లు..
# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే.

**☛టీడీపీ ఆఫీసుకు రాత్రికి రాత్రే స్థల సేకరణ.. నిరుపేదల దరఖాస్తులు మాత్రం బుట్టదాఖలా!**

**☛సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు .**





పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఎన్నికల ముందు ఆకాశమే హద్దుగా హామీలిచ్చి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా నిరుపేదల ఇళ్ల స్థలాల ఊసే ఎత్తని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిపై వామపక్షాలు, ప్రజా సంఘాలు సమరశంఖం పూరించాయి. గురువారం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సీపీఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన అఖిలపక్ష, వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కె రామాంజనేయులు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలో వార్డు సచివాలయాల ద్వారా సుమారు 4 వేల పైచిలుకు లబ్ధిదారులతో దరఖాస్తులు చేయించగా, అందులో 2,400 మంది నిరుపేదలు ఇళ్ల స్థలాలకు అర్హత సాధించారని తెలిపారు. ఎన్నికల హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ నిరుపేదలకు ఒక్క గజం స్థలం కూడా ఇవ్వని ప్రభుత్వం, అధికార పార్టీ జిల్లా కార్యాలయానికి మాత్రం రాత్రికి రాత్రే స్థల సేకరణ పూర్తి చేసి జీవోలు జారీ చేసుకోవడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. రంగా నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో పేదలకు శఠగోపం పెడుతూ, అధికార పార్టీ నేతలు ప్రభుత్వ భూములను లూటీ చేస్తున్నారని మండిపడ్డారు.

?నంద్యాల పట్టణంలో గత 10 ఏళ్లుగా పేదలకు స్థలాల పంపిణీ ఊసే లేదని, పెరిగిన జనాభాకు తోడు, నిలువ నీడ లేక ఒకే చిన్న ఇంట్లో రెండు మూడు జంటలు కాపురం చేస్తూ నరకప్రాయంగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకటొకటి నెరవేరుస్తుందని అన్నారు సిపిఎం జిల్లా నాయకులు నరసింహ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన సెంటు స్థలం సరిపోదంటూ నాటి ఎన్నికల ప్రచారంలో గగ్గోలు పెట్టిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తూ పేదలను ఘోరంగా వంచిస్తున్నారని విమర్శించారు.

సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు చౌడప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని, ఇందులో భాగంగా పట్టణ ప్రాంతాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు సెంట్ల ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించడంతో పాటు, ఇంటి నిర్మాణ ఖర్చుల కోసం ప్రభుత్వమే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

వైస్సార్సీపీ నాయకులు రసూల్ ఆజాద్, సన్నల సాయిరాం రెడ్డి మాట్లాడుతూ గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సైతం మౌలిక వసతులు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తోందని, వేలాది కోట్లు ఖర్చు చేసిన పేదల ఇళ్లు నేడు భూత్ బంగ్లాలగా మారుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒకవైపు పేదలకు స్థలాలు ఇవ్వడానికి భూమి లేదంటున్న ప్రభుత్వం, మరోవైపు చాబోలు గ్రామంలో ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు యథేచ్ఛగా ఆక్రమిస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధి ఫరూక్ చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు.

ముస్లిం జేఏసీ నాయకులు అబులేసు మాట్లాడుతూ బొగ్గులైన్ ప్రాంతవాసులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా, రోడ్డు విస్తరణ పేరుతో బలవంతంగా ఖాళీ చేయిస్తూ పేదల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నాయకులు మస్తాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు, తమ అనుచరులకు అమూల్యమైన ప్రభుత్వ భూములను దారదత్తం చేస్తూ, 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణమని చెప్పి, రోడ్డెక్కడానికి వీల్లేని, కనీస ఫిటినెస్ లేని బస్సులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఆర్టీసీ వ్యవస్థను గాలికి వదిలేశారని విమర్శించారు. ఎస్ డి పి ఐ నాయకులు కరీముల్లా మాట్లాడుతూ ప్రజల మధ్య ప్రాంతీయ, కుల చిచ్చులు పెట్టే ప్రభుత్వ కుట్రలను అడ్డుకుంటామని, తాము ఎల్లప్పుడూ పేదల పక్షానే నిలబడి పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

?పేదలకు న్యాయం జరిగే వరకు, ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కీలక పోరాట కార్యాచరణను ప్రకటించారు. ఇందులో భాగంగా జూన్ 8న జిల్లా కలెక్టర్‌కు, జూన్ 9న న్యాయ, మైనార...

## కూటమి ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్లు మాజీ మంత్రి బుగ్గన.

### బేతంచెర్ల తాగునీటి సమస్యపై చలో నగర పంచాయతీ కార్యక్రమం




బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (జూన్ 4):-- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. గురువారం బేతంచెర్ల పట్టణంలో వైసిపి కార్యాలయం నుంచి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై వెన్నుపోటుకు రెండేళ్లు, బేతంచర్ల పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యపై చలో నగర పంచాయతీ కార్యక్రమం మాజీ మంత్రి బుగ్గన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాజీ మంత్రి బుగ్గన ప్రసంగించారు. పట్టణం నుంచి ర్యాలీగా బుగ్గానిపల్లె, బుగ్గానిపల్లె తండా సమీపాన ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వరకు మాజీ మంత్రి బుగ్గన పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ జన చలం రెడ్డి, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, డోన్ శ్రీరాములు, రైతు విభాగం అధ్యక్షులు మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ ర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, జెడ్పీటీసీలు, పోస్ట్ ప్రసాద్, బొబ్బల శివరాం రెడ్డి, బుగ్గన మన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ





హోళగుంద పల్లె వెలుగు జూన్ 04 హొళగుంద మండల కేంద్రంలో ఉన్న ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు హొళగుంద బస్టాండ్ వద్ద కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ, హామీ పత్రాలను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనలో ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షితో పాటు ఆలూరు తాలూకా వైఎస్సార్‌సీపీ పార్టీ పరిశీలకులు రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జూన్ 14 నుంచి జూలై 14 వరకు ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో, పార్టీకి చెందిన అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా అర్హత సాధించిన ఓటర్ల పేర్లను నమోదు చేయించే బాధ్యత కూడా పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లదేనని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఓటర్ల జాబితా విషయంలో అభ్యంతరాలు ఉంటే సంబంధిత బూత్ స్థాయి అది, కాంులకు తెలియజేయాలని, అధికార ప్రాబల్యంతో పార్టీ కార్యకర్తల ఓటు హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలూరు తాలూకా వైఎస్సార్‌సీపీ పార్టీ పరిశీలకులు రామచంద్ర రెడ్డి, మండల కన్వీనర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఉపాధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, తాలూకా, మండల కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల మండలంలో వైసీపీ నేతల నిరసన

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ :-కొలిమిగుండ్ల మండలంలో స్థానిక వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలపై ముద్రించిన కరపత్రాలను దహనం చేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు--నంద్యాల జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





మహానంది, పల్లె వెలుగు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మహానంది మండలంలోని అల్లినగరం, తమ్మడపల్లె, మహానంది, గ్రామాల్లో యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ సభ్యులు, కో బూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో కూటమి నాయకులను సమన్వయం చేసుకొని ఫలితాలు సాధించేలా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం రాముడు గౌడ్, మారెడ్డి సుబ్రహ్మణ్యం, హరి ప్రసాద్ రెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున, దస్తగిరి, పాశం శ్రీనివాసులు, గుద్దేటి నాగరాజు, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వ్యాపార ప్రతినిధి, పొదుపు సంఘాల వివో ఏ హఠాత్ మరణం..





గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం బిలకలగూడూర్ గ్రామానికి చెందిన కుమ్మరి బజారు 58 వయస్సు గ్రామంలో పొదుపు సంఘాల కు చాలాకాలం నుంచి విధులు నిర్వహిస్తూ మహిళల్లో చైతన్య అభివృద్ధి తీసుకొచ్చి సంఘాలను బలోపేతానికి కృషి చేసి సంఘాలుగా ఏర్పాటు చేసి మహిళలకు అందరికి సేవలు అందించి తనదైన శైలిలో మహిళలకు ఉత్తమ సేవ అందించారు. అదేవిధంగా ఆ నమ్మకంతో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు 2014 నుంచి వ్యాపార ప్రతినిధిగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు గ్రామంలోని రైతులకు సంఘాలకు అందరికీ ఉత్తమ సేవలందించి మంచి పేరు గుర్తింపు పొందిన బజారు బుధవారం నాడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు అనారోగ్యం చేత చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు ఆయన హఠాత్ మరణం గ్రామంలో విశాఖ ఛాయలు అములుకున్నాయి అటు కుటుంబ సభ్యులతో పాటు, పలువురు గ్రామ రాజకీయ నాయకులు మరియు స్నేహితులు బంధువులు తనతోటి ఉద్యోగంలో ప్రయాణం సాగించిన ఉద్యోగస్తులు అందరూ ఆయనకు నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని పలు సూచనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గడివేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జ్యోతిలక్ష్మి మేడం మరియు బ్యాంక్ సిబ్బంది ప్రేమ్ సాగర్ ,నరేంద్ర, బ్యాక్ మెసెంజర్ తెలుగు శ్రీనివాసులు. మండల మహిళా సమైక్య నుంచి ఎపిఎం జ్యోతిమేడం ,మండల సమైక్య అధ్యక్షురాలు ఎల్లమ్మ, సీసీలు చెన్నయ్య, మహాభూబి ,చెన్నయ్య , ఆంధ్ర ప్రగతి వ్యాపార ప్రతినిధులు, మద్దిలేటి, రాజేష్ బాబు, కే వెంకటరమణ, సతీష్ ,రఫీ, గోల్డ్ అప్రైజర్ భాష,మరియు వివోఏలు, గోపికృష్ణ, ఎం వెంకటేశ్వర్లు, శాంతమ్మ, నాగమ్మ, సరోజ, రసూల్, ఉమాదేవి, బాలరాజు, ఇంకా పలువురు ఆయనకు నివాళులర్పించడం జరిగింది.

## భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంట దిగుబడులు



మహానంది, పల్లె వెలుగు భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంట దిగుబడులు అధికంగా వస్తాయని విస్తరణ విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ ఏ. వీరయ్య పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రైతుసేవా కార్యాలయంలో బుక్కాపురం, శ్రీనగరం, గ్రామాల రైతులకు మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో పంటపొలాల 'ఖేత్ బచావో అభియాన్' సంరక్షణా ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు పల్లెపల్లెన నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేందుకు అవసరమైన సాంకేతికతను అందిపుచ్చుకునే కార్యక్రమాలు చేపట్టామన్నారు. భూసార పరీక్షల ఆధారంగా వచ్చిన ఫలితాలను బట్టి సేంద్రియ, పశువుల పేడ, పచ్చిరొట్ట పైర్లు, జీవన ఎరువులు,వివిధ రకాల చెక్కల రూపంలో పొలానికి అందజేయాలన్నారు. నేల శాస్త్ర విభాగం సహాయాచార్యులు డాక్టర్ వై. సతీష్ మాట్లాడుతూ.. నేల ఆరోగ్యం ఎంతబాగుంటే మనిషితోపాటు సమస్త జీవరాశుల ఆరోగ్యం కూడా అంతే బాగుంటుందన్నారు. పంట పొలాలను బీడు భూములుగా మారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోనే ఎక్కువ ఎరువులు వాడే జిల్లాల్లో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారిణి శిరీష, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం: వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం

**● వెన్నుపోటుకు రెండేళ్లులిప్యాపిలిలో నిరసన ర్యాలీ ● కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతుల దహనం ● హామీలు నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరిక**





**సూపర్ సిక్స్ కాదు.. సూపర్ ఫాల్స్ హామీలు!**

పల్లె వెలుగు-ప్యాపిలి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కిందని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం పిలుపు మేరకు.. 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరిట గురువారం ప్యాపిలి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. ?పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, ప్రధాన వీధుల గుండా సాగుతూ అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం, ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రతులను రోడ్డుపై దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి బొర్రా మల్లిఖార్జున రెడ్డి, మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, మస్తాన్ ఖాన్, కొండయ్య మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీల పేరుతో ప్రజలను నమ్మించి, ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చింది. తీరా గద్దెనెక్కి రెండేళ్లు గడుస్తున్నా ఆ హామీల ఊసే ఎత్తడం లేదు. ఇది ప్రజాస్వామ్యాన్ని, ప్రజల నమ్మకాన్ని వెన్నుపోటు పొడవడమే" అని ఆరోపించారు.

**అర్హులందరికీ అన్యాయం:**

వైఎస్సార్‌సీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై పలు డిమాండ్లతో విమర్శలు గుప్పించారు:

పెన్షన్ల ఎగనామం: బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చెప్పి మాట తప్పారు.

***మహిళలకు మోసం: 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామన్న 'ఆడబిడ్డ నిధి' హామీని ఇప్పటి వరకు అమలు చేయలేదు.***

యువతకు నిరుద్యోగ భృతి: ఉద్యోగాలు కల్పించకపోగా, నిరుద్యోగ భృతి ఇవ్వడంలోనూ ఈ ప్రభుత్వం పూర్తిగా అట్టర్ ప్లాప్ అయింది.

రాబోయే రోజుల్లో పోరుబాట: కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి తాము ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో ప్రజా క్షేత్రంలోనే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని నేతలు హెచ్చరించారు. హామీల సాధన కోసం రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బోరెడ్డి రాము, బషీర్, రజని, ప్రభాకర్ రెడ్డి, విగ్న, సాగర్, పెద్దిరాజు, వెంకటేశు, రామ్మూర్తి, నాగరాజు, రంగనాయకులు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేటి వాగు వెంట మాఫియా త్రవ్వకాలు

### చోద్యం చూస్తున్న కేసీ అధికారులు






బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 4 : మట్టి మాఫియా దారులు చెలరేగిపోతున్నారు. యదేచ్చగా మట్టిని తరలిస్తూ రైతు ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు. మట్టి మాఫియా పనులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. కొందరు గ్రామస్థాయి నాయకులను అడ్డం పెట్టుకొని అక్రమంగా మట్టిని తరలించుకొని పోతూ సొమ్ము చేసుకుంటున్నారు. గత రెండు రోజులుగా బండి ఆత్మకూరు సింగవరం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న మద్దిలేరు వాగు కట్టను మట్టి మాఫియా దారులు బహిరంగంగా జెసిబి సహాయంతో ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకొని మట్టిని తరలించుకొని పోతున్నారు. గత కొద్ది కాలం క్రితం వర్షాకాలంలో మద్దిలేరు వాగు పొంగి ప్రవహిస్తూ ఉండటంతో ఉపాధి హామీ పనుల ద్వారా మద్దిలేరు వాగు కట్టను పటిష్టంగా నిర్మించుకున్నట్లు ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. దీనివల్ల మద్దిలేటి వాగులో నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో బలమైన కట్టలను ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటలు నీట మునిగిపోయే పరిస్థితి లేదని రైతులంటున్నారు. మద్దిలేరు వాగు సమీపంలో కొంతమంది అక్రమార్కులు దృష్టి సారించి గత రెండు రోజులుగా జెసిబి సహాయంతో మట్టిని తరలించుకొని పోతూ ఉన్నారన్న విషయం రైతుల దృష్టికి వచ్చింది. కొంతమంది రైతులు ఈ విషయం తెలుసుకొని గురువారం మట్టి తరలిస్తున్న ప్రదేశానికి చేరుకొని అక్రమార్కులతో రైతులు వాదనలకు దిగారు.. తమ పనులకు అడ్డు తగలడంతో మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు అక్కడినుండి పలాయనం చిత్తగించారు. అక్రమార్కులు అక్రమంగా మట్టిని తరలించుకొని పోవడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతంలో పంట పొలాలు నీటి మునిగిపోయే అవకాశం ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మట్టి మాఫియా దారులు అక్రమంగా యదేచ్చగా మట్టిని తరలించుకొని పోతూ ఉంటే కేసి కెనాల్ అధికారులు ఏం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల క్రితం కడమకాల్వ సమీపంలో యదేచ్చగా మట్టి మాఫియా దారులు అక్రమంగా మట్టిని తరలించుకొని పోయి లక్షల రూపాయలను సొమ్ము చేసుకున్నారు. వేల టన్నుల బరువుతో టిప్పర్ల ద్వారా తెలుగు గంగ కాలువ కట్టలపై మట్టిని తరలించారు. యదేచ్చగా మట్టిని తరలించుకొని పోతూ ఉన్నప్పటికీ తెలుగు గంగ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. భవిష్యత్తులో తెలుగు గంగ కాలువలో నీరు అధికమైనప్పుడు కాలువ కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని రైతులు అప్పట్లోనే ఆరోపణలు గుప్పించారు. తిరిగి మట్టి మాఫియా దార్లు చెలరేగిపోయి మద్దిలేరు వాగు వద్ద మట్టిని తరలించకపోయే పనులకు పూనుకున్నప్పటికీ కెసి అధికారుల దృష్టికి రాకపోవడం కొసమెరుపు.

# వెన్నుపోటుకు రెండేళ్లు.

***రుద్రవరంలో వైఎస్ఆర్సిపి భారీ నిరసన ర్యాలీ.***



రుద్రవరం. పల్లె వెలుగు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తయినప్పటికీఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందంటూ రుద్రవరంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు నిరసన గళం విప్పారు. వైఎస్ఆర్సిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) ఆదేశాల మేరకు గురువారం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ర్యాలీలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. స్థానిక హైస్కూల్ నుండి అమ్మవారి శాల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. "వెన్నుపోటుకు రెండేళ్లు" అంటూ నినాదాలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మోసపూరితమైన హామీలను నమ్మి ప్రజలు ఓటు వేస్తే, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని గంధం రాఘవరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం ప్రజల ఆశలను ఆశలను అడియాసలు చేస్తోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోని ప్రభుత్వం కూలిపోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రసాద్ రెడ్డి,, టి ఏ నరసింహారావు, హరి నారాయణ, డే గాని వెంకటేష్, జాకీర్ హుస్సేన్, పెద్దన్న,పాణ్యం చంద్ర, సవరం నాగ ముని, మాధవ, జయరాముడు, శూలం ప్రభాకర్, డిష్ భాస్కర్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా అగ్నివీర్ ఎంపికైన రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థి మహీధర్ యాదవ్.



రుద్రవరం. పల్లె వెలుగు : ఏపీ మోడల్ స్కూల్, రుద్రవరం విద్యార్థి మహీధర్ యాదవ్ 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఈ విద్యాసంస్థలోనే విద్యను అభ్యసించారు. తన కృషి, పట్టుదల, క్రమశిక్షణ మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో విద్యా రంగంలో విశేష ప్రతిభ కనబరిచి, ప్రస్తుతం అగ్నివీర్ వాయు ద్వారా భారత వైమానిక దళం ఇండియన్ ఆర్మీలోలో ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా మహీధర్ యాదవ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హృదయపూర్వకంగా అభినందించారు. ఆయన సాధించిన ఈ విజయం పాఠశాలలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహీధర్ యాదవ్ ఈ నెల 25వ తేదీన విధుల్లో చేరనున్నట్లు తెలిపారు. ఆయన దేశ సేవలో అత్యుత్తమంగా రాణించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల కుటుంబం ఆకాంక్షించింది. అలాగే, బి నాగిరెడ్డి పల్లె కి చెందిన మహీధర్ యాదవ్ తల్లిదండ్రులు లింగ మూర్తి వాణిశ్రీ తమ కుమారుడిని క్రమశిక్షణతో పెంచి, విద్యాభ్యాసంలో ప్రోత్సహించి ఈ విజయానికి బలమైన పునాది వేశారు. వారి సహకారం వల్ల విద్యార్థి మాత్రమే కాకుండా పాఠశాలకు కూడా మంచి గుర్తింపు, గౌరవం లభించిందని ప్రిన్సిపాల్ ప్రశంసించారు.

**మహీధర్ యాదవ్ సందేశం:**

"నా విజయానికి కారణమైన నా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం కుటుంబానికి, బి.నాగిరెడ్డి పల్లె అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. చిన్నప్పటి నుండి దేశ సేవ చేయాలనే నా కల నేడు అగ్నివీర్ వాయుగా ఎంపిక కావడంతో సాకారమైంది. కష్టపడి లక్ష్యంపై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చని నేను నమ్ముతున్నాను. నా లాంటి విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ కలలను నిజం చేసుకోవాలని కోరుకుంటున్నాను. దేశ సేవలో అంకితభావంతో పనిచేసి మా పాఠశాలకు, తల్లిదండ్రులకు, నా గ్రామం బి . నాగిరెడ్డి పల్లె కి, రుద్రవరం మండలం లో ఉన్న అందరికీ మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తాను.

# వైసీపీ కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదు,

## వ్యక్తిగత ధూషణలకు స్వస్తిపలకండి, అభివృద్ధికి బాటలు వేయండి.. వైసీపీ





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో వైసీపీ కార్యాలయం పై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు దేశంపార్టీ అధికారం చేపట్టి 2 సంవత్సరాలు పూర్తి అయ్యింది, అయితే ఎన్నికల సందర్భంగా ప్రజలకు కూటమి ప్రభుత్వం ఉమ్మడి మేనిఫెస్టోను విడుదలచేసి అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలు హామీలను అమలు చేయలేదని, ప్రజలను వెన్నుపోటు పొడిచారని కాబట్టి ఈ మోసాలను, వెన్నుపోటు చర్యలను ప్రజలకు తెలియజేసేందుకు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు అన్న కార్యక్రమాన్ని చేపడుతూ మేనిఫెస్టోను అన్ని నియోజకవర్గాలలో దహనం చేయడం జరిగిందన్నారు. గురువారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి గృహంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించి టీడీపీ చేస్తున్న వ్యతిరేక విధానాలపై నేతలు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి హాజరయ్యారు.

మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీశైలం నియోజకవర్గంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని అడ్డుకొనేందుకు టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముందుగానే పథకం ప్రకారం ఆత్మకూరులో వైసీపీ కార్యాలయంపై దాడి చేయించి అతర్వాత మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆత్మకూరుకు వెళ్లకుండా చేయడం సరికాదని అన్నారు. జిల్లా ఎస్పీ ఈ విషయంపై ఆలోచించి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిన్న శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో వైఎస్ఆర్సిపి కార్యాలయంపై ఇంటిపై చేసిన దాడులపై , రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం చేసిన కుట్రాళ్లపై అలాగే నేడు నిర్వహించిన వెన్నుపోటు కార్యక్రమం గురించి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై టిడిపి నాయకులు చేస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాలుగే నాలుగు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ తాగమంటుంది..... పోలీస్ శాఖ ఊదమంటుంది...న్యాయశాఖ రమ్మంటుంది.. ఆర్థిక శాఖ ఫైన్ కట్టమంటుంది..... అంటూ తనదైన శైలిలో విమర్శలు చేశారు.

అలాగే కొందరు టిడిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు తాగడం , తూగడం , వాగడం పనిగా పెట్టుకున్నారని , ఇలాగే కొనసాగితే ఎవరు ఊరుకోరు అని సహనం కోల్పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టిడిపి నాయకులకు హెచ్చరించారు.

***మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవి రెడ్డి మరియు శిల్పా చక్రపాణి రెడ్డి మట్లాడుతూ... ప్రశ్నిస్తే కేసులు, దాడులు పెడుతున్నారని అన్నారు. చేస్తూ ప్రజల దృష్టి మరల్చటానికి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ మహానేత విగ్రహ ధ్వంసం తాజాగా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో వైసీపీ కార్యాలయంపై టీడీపీ శ్రేణుల దాడి చేయడం, అలాగే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మోసాలను వెన్నుపోటు గురించి ప్రజలకు తెలియజేసేందుకు శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెళ్తుంటే పోలీసులు గృహనిర్బంధం చేయడం జరిగిందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన టీడీపీ వారిని అరెస్ట్ చేయాల్సి ఉండగా వైసీపీ వారిని నిర్బంధించడం సమంజసంగా లేదన్నారు. దాడుల సంస్కృతి ఎవరు మొదలు పెట్టారో గమనించాల్సి ఉందన్నారు. దుర్భాషలాడింది ఎవరు? దాడులు చేసింది ఎవరు? తెలుగు దేశం నాయకులకు ఒక్కటే చెబుతున్నాం...మీరు ఏవిధంగా మాట్లాడతారో.. అలాగే తాము వ్యవహరిస్తామని, వెనకడుగు వేసే ప్రసక్తేలేదన్నారు. దాడులు చేస్తే భయపడం, కేసులకు భయపడం, జైల్లో పెడితే భయపడం మేము కూడా వడ్డీతో సహాచెల్లిస్తామని హెచ్చరించారు.***

ఇస్సాక్ బాష మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వం త్రికరణశుద్ధిగా ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. చేసిన మోసాలను ప్రజలకు తెలియజేస్తూ టీడీపీ ఉమ్మడి మేనిఫెస్టో పత్రాలను దహనం చేయడం జరిగిందన్నారు. దివంగత డా. వైస్సార్ విగ్రహం ధ్వంసం చేసిన ఘటనలో జంబులయ్య మానసిక రోగి అని చెబుతూ ఘటన జరిగిన కొద్ది సమయంలోనే టీడీపీ నాయకులు చేయడం అతను వైసీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. స్టేషన్కు వెళ్లేలోపే జంబులయ్య కు చెందిన మెడికల్ రిపోర్ట్లు పోలీస్ అధికారుల టేబుల్ మీదకు రావడం గమనించామన్నారు. అయితే ఈ వ్యక్తి టీడీపీ నేతలతో, జనసేన నేతలతో దిగిన ఫోటోలు బహిర్గతం చేయడం జరిగిందన్నారు. టీడీపీ నాయకులు వైసీపీ నేతలను అనవసరంగా దిగజారి మాట్లాడటం తగదన్నారు. ప్రజలు గమనిస్తుంటారన్నారు. ఇటువంటి విధానాలకు స్వస్తిపలకాలని, అభివృద్ధి చేసేందుకు కృషిచేయాలని కోరారు. వ్యక్తిగత ధూషనల వద్దన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పి.పి. మధుసూదన్ రెడ్డి, మీది వేముల ప్రభాకర్ రెడ్డి, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి , నారాయణరెడ్డి , మైనార్టీ నాయకులు యూనుస్ బాష , మహిళ రాష్ట్ర నాయకురాలు శశికళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## కర్నూలులో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహిళా కిలాడీ అరెస్ట్

## 25 గ్రాముల బంగారం, రూ. 55,000 నగదు స్వాధీనం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :-నగరంలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఒక కిలాడీ మహిళను కర్నూలు ×××-టౌన్ పోలీసులు బుధవారం సాయంత్రం చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితురాలి నుండి సుమారు 25 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు, గతంలో మరో చోరీ చేసిన సొత్తును విక్రయించగా వచ్చిన రూ. 55,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు: పోలీసుల కథనం ప్రకారం.. కర్నూలు టౌన్ శ్రీరామ నగర్‌కు చెందిన దాసరి శిరీష (39) అనే మహిళ గత నెల మే 19వ తేదీన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వెళ్లారు. మరుసటి రోజు (మే 20) సాయంత్రం 6:00 గంటల సమయంలో ఆమె ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. బెడ్‌రూమ్‌లోని డ్రెస్సింగ్ టేబుల్‌లో దాచిన సుమారు 25 గ్రాముల బంగారు ఆభరణాలను దుండగులు దొంగిలించుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు ×××-టౌన్ పోలీసులు జూన్ 2వ తేదీన క్రైమ్ నెం. 156/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నంద్యాల చెక్ పోస్ట్ వద్ద పట్టుబడ్డ నిందితురాలు: ×××-టౌన్ సీఐ డాక్టర్ పి. శేషయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ ఎం. చంద్రశేఖర్ రెడ్డి మరియు వారి సిబ్బంది జూన్ 3వ తేదీ సాయంత్రం 4:30 గంటల సమయంలో నంద్యాల చెక్ పోస్ట్ వద్ద గల అరుంధతి నగర్ వెళ్లే రోడ్డు వైపు ఉన్న టీవీ టవర్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న జెగ్గిలి నాగ మల్లేశ్వరి (32, భర్త గడ్డా శివప్రసాద్) అనే మహిళను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ తానే చేసినట్లు ఒప్పుకుంది. ఆమె నివాసం ప్రస్తుతం శ్రీరామ నగర్ కాగా, పాత నివాసం సాయిబాబా సంజీవ్ నగర్ అని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు: నిందితురాలి నుంచి దొంగిలించిన మొత్తం 25 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేశారు. ఇందులో: ఒక బంగారు నెక్లెస్ (బరువు సుమారు 15 గ్రాములు) ఒక జత బంగారు చెవి కమ్మలు - డ్రాప్స్ (బరువు సుమారు 3 గ్రాములు) మరొక జత డిజైన్ బంగారు చెవి కమ్మలు (బరువు సుమారు 3 గ్రాములు) ఒక జత పెద్ద కమ్మలు (బరువు సుమారు 3 గ్రాములు) ఒక బంగారు ఉంగరం (బరువు సుమారు 1 గ్రాము) గతంలోనూ భారీ చోరీ -- నగదు రికవరీ: పోలీసుల లోతైన విచారణలో నిందితురాలు నాగ మల్లేశ్వరి గతంలోనూ దొంగతనానికి పాల్పడినట్లు తేలింది. ఈ ఏడాది ఫిబ్రవరి 11న కర్నూలు టౌన్, 4వ క్లాస్ ఎంప్లాయ్స్ కాలనీ, గణేష్ నగర్-2 లో నివసించే బెస్త నాగరాజు ఇళ్ళలో కూడా ఈమె దొంగతనానికి పాల్పడింది. ఆ ఘటనపై అప్పట్లో క్రైమ్ నెం. 33/2026 కింద కేసు నమోదైంది. ఈ కేసులో కూడా నిందితురాలిని అధికారికంగా అరెస్ట్ చేసిన పోలీసులు, ఆమె దొంగిలించిన బంగారం మరియు వెండి ఆభరణాలను ఒక గుర్తుతెలియని వ్యక్తికి అమ్మగా వచ్చిన రూ. 55,000 నగదును రికవరీ చేశారు.

***పోలీస్ సిబ్బందికి డీఎస్పీ అభినందనలు: ఈ రెండు కేసులను అత్యంత వేగంగా ఛేదించి, నిందితురాలిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కర్నూలు 3 టౌన్ సీఐ డాక్టర్ పి. శేషయ్య, ఎస్ఐ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, హెచ్‌సీ-2450 ఎ. వెంకటేశ్వరరావు, హెచ్‌సీ-2619 ఎం. శ్రీనివాసులు, పీసీ-1552 జె. శేఖర్, పీసీ-1738 ఎం. .కిరణ్, మరియు మహిళా పోలీస్ ఖౌజ-4109లను జిల్లా డీఎస్పీ (బాబా) ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.***

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు: కల్లూరులో వైఎస్సార్సీపీ నిరసన

- కూటమి హామీల ప్రతులను దహనం చేసిన వైఎస్సార్సీపీ శ్రేణులు
- చెన్నమ్మ సర్కిల్ వద్ద భారీ ధర్నా, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు
- సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్న కాటసాని
- ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరిక






కల్లూరు: ఎన్నికల హామీల అమలులో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కల్లూరులో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. చెన్నమ్మ సర్కిల్ వద్ద ధర్నా చేపట్టిన పార్టీ శ్రేణులు కూటమి ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీల ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాలతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగానే ఈ ఉద్యమం చేపట్టామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే వరకు వైఎస్సార్సీపీ ప్రజల తరఫున రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసనలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చెన్నమ్మ సర్కిల్ పరిసరాలు కొంతసేపు నినాదాలతో మార్మోగాయి.

## ఘనంగా నల్లారెడ్డి జన్మదిన వేడుకలు.

**మిత్రులు ఆత్మీయులు మధ్య భారీగా కేక్ కట్ చేసి సంబరాలు.**



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలో ఎంతోమందికి ఉపాధి కల్పించిన వ్యక్తిగా మరియు సమాజానికి సేవ చేస్తూ పేరు ప్రఖ్యాతలు అవసరం లేదు సమాజమే దేవాలయం అని జీవిస్తున్న వ్యక్తి తంగర డోనా నల్లారెడ్డి. అటువంటి నిజమైన సేవ భావాజాలగల వ్యక్తి ఆదోని పట్టణంలో సుమారు 80 మహిళ కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ వారి జీవితాలకి వెలుగు కనిపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఎస్ కే డి కాలనీ లో జీన్స్ ప్యాంట్ల తయారీ కేంద్రం శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పిస్తూ నల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సాధికారత కమిటీ మెంబర్,ఇండియన్ టెలికం సర్వీస్ అడ్వైజరీ కమిటీ మెంబర్ చాగి మల్లికార్జున రెడ్డి,పల్లె వెలుగు ఆదోని డివిజన్ ఇంచార్జ్ విరపాక్షి రెడ్డి, పల్లె వెలుగు రూరల్ విలేకర్ నాగరాజ్, నంది పత్రిక ఆదోని ప్రతినిధి సురేష్, హెచ్ఎంటీవీ మంజునాథ్, ఆదోని చరణ శ్రీ వైన్ షాప్ అధినేత చక్రధర్, బసాపురం మధు మరియు స్నేహితులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆళ్లగడ్డ పట్టణంలో ప్రజా గ్రీవెన్స్

**☛అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకూ కృషి చేస్తాం**

**☛ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 4 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 వారాల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా నేడు శుక్రవారం చివరి వారం 'ప్రజా గ్రీవెన్స్' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ సదస్సుకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తో పాటు జిల్లా ఉన్నతాధికారుల యంత్రాంగం వస్తారన్నారు. 4 వారాల ప్లాన్‌లో చివరి వారం సదస్సు కాబట్టి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగే ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలందరికీ సౌకర్యంగా ఉండేలా భోజన వసతి కూడా కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకూ తన కృషి నిరంతరం కొనసాగుతుందన్నారు.

## మౌలిక వసతులపై దరఖాస్తు చేసుకోండి.



మహానంది, పల్లె వెలుగు గ్రామాల్లో మౌలిక వసతులపై దరఖాస్తు చేసుకోవాలని పిఆర్ ఏఈ వెంకట రాముడు మహానంది మండలం బొల్లవరం గ్రామంలో సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ..ఈ నెల జూన్ 12 నుండి జూలై 12వ తేదీ వరకు ఆత్మకూరులో ప్రతి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరుగుతుందని, 12 నుంచి ఆత్మకూరులో ప్రారంభమ వుతుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల ప్రజలు ఆత్మకూరులో జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇక్కడ దరఖాస్తు చేసుకున్న వాటికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రిజ్వాన, గ్రామస్తులు పాల్గొన్నారు.